

వివరాలు మెయిన్‌లో

**సంస్కృతి, సంప్రదాయం కాపాడుకోవాలి**


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

గురువారం | 08 అక్టోబరు , 2026 | పేజీలు : 6


## తెలంగాణ ఉద్యమంలో ఆర్‌టిసి ఉద్యోగుల పాత్ర కీలకం

### దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్

### కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక యూనియన్లకు మళ్లీ ప్రాధాన్యం...



**ప్రజాపక్షం/దేవరకొండ;** తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆర్టిసి కార్మికులు చేసిన పోరాటం మరువలేనిదని దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. ఆర్టిసి కార్మికుల హక్కులు, సంక్షేమ కోసం యూనియన్లు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఆర్టీసి యూనియన్ల్ ఎన్నికలు ఈనెల 09న జరగనున్న నేపథ్యంలో బుధవారం దేవరకొండ ఆర్టిసి డిపోలో ఎన్నికల ప్రచారంలో ఎంఎల్‌ఏ బాలునాయక్ పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారానికి బుధవారంతో గడువు ముగియనున్న నేపథ్యంలో డిపో పరిధిలో కార్మికులను కలిసి యూనియన్ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో యూనియన్లకు మళ్లీ ప్రాధాన్యత వచ్చిందని, ఆర్టిసి ని ప్రభుత్వంలో విలీనం చేసేందుకు కట్టుబడి ఉందని అన్నారు. కార్మికుల భవిష్యత్తు, వారి హక్కులు, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఎన్నికల్లో పాల్గొనాలని కాంగ్రెస్‌కు అనుబంధంగా ఉన్న ఐఎన్‌టియూసి ఆధ్వర్యంలోని తెలంగాణ వర్కర్స్ యూనియన్ టిడబ్ల్యూయూఎస్‌డబ్ల్యూఎఫ్ కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని ఎంఎల్‌ఏ బాలునాయక్ కార్మికులను కోరారు. టిడబ్ల్యూయూకు బాణం గుర్తు, ఎస్‌డబ్ల్యూఎఫ్‌కు నక్షత్రం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎంఎల్‌ఏ సమక్షంలో వివిధ సంఘాలకు చెందిన పలువురు ఆర్టిసి ఉద్యోగులు టిడబ్ల్యూయూలో చేరారు. ఈసందర్భంగా వారికి యూనియన్ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ ఎన్నికల ప్రచారంలో పున్న వెంకటేశ్వర్లు ఆలంపల్లి నర్సింహా, వెంకటేష్‌గౌడ్, రయిస్, వేణుధర్‌రెడ్డి, సురేష్‌గౌడ్, రాంసింగ్, హరికృష్ణ, సాయిచంద్రగౌడ్, ఇలియాస్, కూటమి నాయకులు, ఆర్టిసి ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

## గొర్రెల మేతకు వెళ్లే వారిని అటవీశాఖ ఇబ్బంది పెట్టొద్దు



**ప్రజాపక్షం/చందంపేట;** నల్లగొండ జిల్లా చందంపేట మండలం గొర్రెల పెంపకందారులను అటవీశాఖ అధికారులు ఇబ్బందులకు గురిచేయకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ నల్గొండ జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార సంఘాల అధ్యక్షులు జిల్లా పశుసంవర్ధక శాఖ జేడి డా. రమేష్‌ను బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా జిల్లా కార్యదర్శి బందెల తిరుపతయ్యయాదవ్, ఊరిబండి శ్రీనివాస్‌యాదవ్‌లు మాట్లాడుతూ చందంపేట మండలంలోని కంబాలపల్లి, పొగిళ్ళ, చిత్రియాల, రేకులగడ్డ, మూడుదండ్ల, తేల్దేవరపల్లి తదితర గ్రామాల్లో గొర్రెలను మేపేందుకు వెళ్లే పెంపకదారులను అటవీ శాఖ అధికారులు ఇబ్బందులకు గురిచేయకుండా, దౌర్జన్యాలకు పాల్పడకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. గొర్రెల మేత కోసం ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను క్షేత్రస్థాయిలో అమలు చేసి, పెంపకదారులకు స్వేచ్ఛగా మేత మేపుకునే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. జీవో ఎంఎస్ నెం 559, రెవెన్యూ(అగ్రికల్చర్)శాఖ 1996 ప్రకారం ప్రభుత్వ బంజరు భూములను గొర్రెల మేతకు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని, జీవో నెం 1016 ప్రకారం చెరువుల కట్టలపై ఉన్న తుమ్మచెట్లను గొర్రెల మేతకు వినియోగించుకునే ఉత్తర్వులను ప్రతి గ్రామంలో అమలు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో వెంకన్న యాదవ్, తిరుపతయ్య, సైదులు, కోటి, జానయ్య, కొండయ్య, ఆవులేను, సైదులు, గంగరాజు, దుర్గయ్య, వెంకన్న, వంశీ, నాగరాజు, సోమేశ్వర్, సైదులు పాల్గొన్నారు.

## ఎంప్లాయిస్ యూనియన్ జెఎసి కూటమి గెలిపిద్దాం...




వివరాలు మెయిన్‌లో

### గుర్తింపు సంఘ ఎన్నికల ప్రచార బహిరంగ సభలో పల్లా నర్సింహారెడ్డి

### దేవరకొండ ఆర్‌టిసి డిపో ముందు ప్రచార సభ

## ప్రజావాణికి వినతులు కరువు

### అధికారుల వైఫల్యమా.. ప్రజల స్పందన లోపమా?

### మండలాల్లో అంతంతమాత్రంగానే దరఖాస్తులు

**ప్రజాపక్షం/నకిరేకల్ :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న మం డల స్థాయి ప్రజావాణికి స్పందన అంతంతమాత్రంగానే ఉంటోందని విమర్శలు వెలువెత్తుతున్నాయి. నాలుగు కార్యక్రమాలు పూర్తయినా పలు మండలాల్లో దరఖాస్తులు వేళ్లపై లెక్కించే స్థాయిలోనే ఉన్నాయి. దీంతో సమస్యలు లేవా.. లేక ఈ వేదికపై ప్రజలకు నమ్మకం లేదా అన్న చర్చ మొదలైంది.

**కట్టంగూరులో మూడు:** కట్టంగూరు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఈవారం జరిగిన ప్రజావాణికి మూడు వినతులు అందాయి.మండలంలో 22 గ్రామ పంచాయతీలు, సుమారు 17 ఆవాస గ్రామాలు ఉన్నప్పటికీ ఈ సంఖ్య తక్కువగా ఉండటం గమనార్హం. మూడు దరఖాస్తులూ రెవెన్యూ శాఖకు సంబంధించినవే. వాటిని ప్రజావాణి పోర్టల్ ద్వారా సంబంధిత అధికారులకు పంపించారు. కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు హాజరయ్యారు.

**కేతేపల్లిలో నిల్.. నకిరే-కల్‌లో ఏడు:** కేతేపల్లి మండలంలో 16 గ్రామ పంచాయతీలు, మూడు ఆవాస గ్రామాలు ఉండగా ఈవారం సోమవారం ఒక్క వినతీ రాలేదు. నకిరేకల్ మండలంలో 17 గ్రామ పంచాయతీల నుంచి ఏడు ఈవారందరఖాస్తులు అందాయి. వీటిలో రెవెన్యూ నాలుగు, మున్సిపల్ రెండు, ఇరిగేషన్ ఒకటి ఉన్నాయి.

**ప్రచార లోపమే కారణమా**

ప్రతి సోమవారం కార్యక్రమం జరుగుతున్నా గ్రామస్థాయిలో తగిన ప్రచారం లేకపోవడంతో సమాచారం అందడం లేదన్న ప్రజల నుండి అభిప్రాయం విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పంచాయతీ కార్యదర్శులు,సర్పంచులు గ్రామసభలు,డప్పు చాటింపు తదితర మార్గాల్లో తేదీ, సమయం, ఫిర్యాదుల స్వీకరణ విధానంపై అవగాహన కల్పించాలి. విస్తృత ప్రచారం నిర్వహించాలని అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

**పర్యవేక్షణతో నమ్మకం పెరిగేనా**

ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా స్థాయి అధికారులు హాజరైతే తరచూ మండల కేంద్రాల్లో జరిగే కార్యక్రమాలను పర్యవేక్షించి, వచ్చిన ఫిర్యాదుల పరిష్కారాన్ని సమీక్షిస్తే ప్రజల్లో విశ్వాసం పెరిగే అవకాశం ఉంటుందని అభిప్రాయం వ్యక్తమవుతోంది . సమస్యలపై వేగంగా చర్యలు తీసుకుని ఫలితాలను తెలియజేయడం ద్వారా ప్రజావాణికి ఆదరణ పెరిగిందని ప్రజల నుంచి అభిప్రాయం వ్యక్తమవుతోంది.



## మురుగు కాలువల సమస్యలో సాయి బృందావన్ కాలని

### 12 ఏండ్లుగా పరిష్కారం కోసం ఎదురు చూపులు

### శాశ్వత పరిష్కారం చూపాలని కాలనీ వాసుల డిమాండ్

**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి పరిధిలోని 6వ వార్డులో గల సాయి బృందావన్ కాలనీలో మురుగు కాలువల సమస్య తీవ్రంగా వేధిస్తుంది. వెంచర్ ఏర్పాటు సమయంలో కాలనీ అవసరాలకు అనుగుణంగా ఏర్పాటు చేసిన చిన్న సైజు డ్రైనేజీ పైపులకు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే మురుగు నీటి పైపులను అనుసంధానం చేయడంతో సమస్య మరింత జఠిలంగా మారిందని కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిట్యాల పట్టణం గ్రామ పంచాయతీ వ్యవస్థ లో ఉన్నప్పటి నుండి నేటి వరకు సుమారు 12 సంవత్సరాలుగా కాలనీ వాసులు మురుగు నీటి సమస్యతో బాధపడుతున్నారు. కాలనీలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో వర్షాలు వచ్చినప్పుడు, అలాగే ఇతర సమయాల్లో కూడా మురుగు నీరు రోడ్లపైకి వచ్చి వరదలా ప్రవహిస్తోంది. దీంతో కాలనీ ప్రజలు గత పదేళ్ళుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మురుగు నీరు నిల్వ ఉండటంతో దుర్వాసన, దోమల బెడదతో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా దెబ్బతొంటోందని స్థానికులు వాపోతున్నారు. తాత్కాలిక చర్యల వల్ల సమస్య మళ్ళీ పునరావృతమవుతోందని పేర్కొన్నారు. కాలనీ డ్రైనేజీ వ్యవస్థను పూర్తి స్థాయిలో పరిశీలించి, అవసరమైన పెద్ద సామర్థ్యం గల డ్రైనేజీ పైపులను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్, కమీషనర్, సంభందిత అధికారులు కాలనీలోని మురుగు కాలువల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



## పట్టణ అభివృద్ధికి పెద్దపీట

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులను చేపడుతున్నామని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. బుధవారం పట్టణంలోని 18వ వార్డులో రూ.5 లక్షల వ్యయంతో చేపట్టనున్న సిసి డ్రైనేజి నిర్మాణ పనులకు ఆమె శంకుస్థాపన చేసి మాట్లాడారు. పట్టణంలోని ప్రతి వార్డులో అవసరమైన మౌలిక వసతులను గుర్తించి దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ డాక్టర్ం రామ్మూర్తి యాదవ్, వైస్ చైర్మన్ షఫీఉల్లా, ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, నాయకులు మాలోతు చంద్రు నాయక్, నిమ్మల వెంకన్న, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యలపై పోరాటం



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఎన్ఎస్‌యూఐ నాయకులు పోరాడాలని దేవరకొండ ఎంఎల్‌ఎ నేనావత్ బాలునాయక్ నూతనంగా నియమితులైన ఎన్ఎస్ యూఐ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ రమావత్ సేవానాయక్, నల్గొండ జిల్లా అధ్యక్షుడు అంజన్‌కుమార్ యాదవ్‌లకు సూచించారు. నూతనంగా నియమితులైన ఈ ఇద్దరు ఎన్ఎస్‌యూఐ నాయకులు మర్యాద పూర్వకంగా ఎంఎల్‌ఎ బాలునాయక్‌ను కలిశారు. ఎంఎల్‌ఎ వారిని అభినందించి సన్మానించారు. ఎన్ఎస్‌యూఐని బలోపేతం చేస్తూ విద్యార్థులు, యువతకు అండగా నిలిచి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎంఎల్‌ఎ అన్నారు.

## క్లోజర్ స్పేసింగ్‌తో పత్తిలో అధిక దిగుబడులు

**ప్రజాపక్షం/మర్రిగూడ:** పత్తి సాగులో అధిక దిగుబడులు సాధించడంతో పాటు శాస్త్రీయ సాగు పద్ధతులను రైతులకు చేరువ చేయాలనే లక్ష్యంతో ‘కపాస్ కాంతి మిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టివిటీ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలో గల కొండూరు గ్రామంలో రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో క్లోజర్ స్పేసింగ్ (దగ్గరగా విత్తే విధానం),అధిక సాంద్రత పత్తి సాగు విధానాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కొండూరు గ్రామ సర్పంచ్ సీతారామ్, యాదయ్య, మండల వ్యవసాయ అధికారి సాహస, తమ్మడపల్లి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి నాగస్వాతి, ఏటీఎంఏ జయంతితో పాటు రైతులు జంగయ్య, మారారెడ్డి, శ్రీశైలం, రమేష్, సాలర్జంగ్, జహంగీర్,నర్సింహ,సత్తయ్య పాల్గొన్నారు.



# పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



**ప్రజాపక్షం/చిట్యాల:** కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారం కోసం కృషి చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పోకల దేవదాసు అన్నారు. నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సర్వసభ్య సమావేశం పార్టీ పట్టణ అధ్యక్షులు ఎద్దులపురి కృష్ణ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడం వంటి అంశాలపై దృష్టి సారించాలన్నారు. రానున్న రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని దేవదాసు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పందిరి గీతారమేష్, వైస్ చైర్ పర్సన్ గుండెబోయిన లక్ష్మి సైదులు, మండల పార్టీ అధ్యక్షులు జడల చిన్నమల్లయ్య పాల్గొన్నారు.

**పట్టణ నూతన కార్యవర్గం ఎన్నిక:** ఈ సమావేశంలో పూర్తి స్థాయి పట్టణ కమిటిని జిల్లా అధ్యక్షులు పున్న కైలాష్‌నేత ఆదేశానుసారం ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షునిగా ఎద్దులపురి కృష్ణ కొనసాగుతుండగా, కార్యనిర్వాహక అధ్యక్షునిగా జయారపు శివి, ఉపాధ్యక్షులుగా చొల్లేటి శ్రీకాంత్, కడారి దేవేందర్, ప్రధాన కార్యదర్శులుగా గంగాపురం లింగస్వామి, దాసరి వెంకన్న, వరకాంతం నరేందర్‌రెడ్డి, చిరబోయిన మల్లేష్, కార్యదర్శులుగా రుద్రారపు పెద్దులు, కల్యెం నర్సింహ్మా ,అవిరెండి సుందర్, గాదె గీత, జంగలి సైదులు, సిలివేరు మౌనిక, కార్యవర్గ సభ్యులుగా మరో 9 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

**ప్రజాపక్షం/నలగొండ టౌన్:** ఆపదలో ఉన్న వారికి రక్తాన్ని అందించి ప్రాణాలను కాపాడటం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మారం వెంకటరమణారెడ్డి అన్నారు.బుధవారం పట్టణంలోని నాగార్జున ప్రభుత్వ కళాశాల (అటానమస్)సెమినార్ హాల్‌లో ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ మారం వెంకటరమణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.రక్తదానం కేవలం దానం కాదని ఒక ప్రాణానికి మరో ప్రాణం అండగా నిలిచే మహోన్నత సేవ అని అన్నారు. ప్రమాదాలు, అత్యవసర వైద్య పరిస్థితులు, శస్త్రచికిత్సల సమయంలో రక్తం ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో




నాగార్జున ప్రభుత్వ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అంతటి శ్రీనివాసులు,కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ మునిస్వామి, కోఆర్డినేటర్ డాక్టర్ బత్తిని నాగరాజ్,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ నర్సింగ్ కోటయ్య,డాక్టర్ అదే మల్లేశం,మంద సావిత్రి,ఎం వెంకట్ రెడ్డి, డాక్టర్ చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ దరఖాస్తుపై విచారణ



**ప్రజాపక్షం/మోతె :** గ్రీవెన్స్ దరఖాస్తుపై మండలంలోని ఉర్లుగొండ గ్రామ పంచాయితీలో సర్పంచ్ మొక్క వెంకటేశ్వర్లుపై ఎంపిఓ సిహెచ్ కృష్ణవంశీ విచారణ చేపట్టారు. గ్రామంలో నిత్యం విధి నిర్వహణలో పంచాయితీ పనులను చేయవల్సిన సిబ్బందికి అదనంగా పనులు చేయిస్తున్నాడని గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్లుపై గడిచిన ఇరవై రోజుల క్రితం జిల్లా కలెక్టర్‌కు, డిపిఓకు ఫిర్యాదు చేయడంతో గ్రామంలో ఏర్పడిన కొన్ని ఘటనలపై ఫిర్యాదు చేసిన వ్యక్తులను గ్రామ పంచాయితీ సిబ్బందిని ఎంపిఓ ప్రశ్నించగా సిబ్బందిలో ఇద్దరు చేసిన పనులను ఒప్పుకోగా మరో ఇద్దరు పొంతనలేని సమాధానం చెప్పడంతో గ్రామ కార్యదర్శిని వివరణ కోరగా సర్పంచ్ సిబ్బందికి ఎలాంటి పనులు చెప్పవద్దని ప్రతి పనిని సర్పంచ్ ఆధ్వర్యంలో జరుగుతుందని చెప్పారు. కార్యదర్శి గ్రామంలో ఎలాంటి పనులు చేయడం లేదని విధులకు కూడా హాజరు కావడం లేదని పనికట్టుకొని పేపర్లో రాయించడం ఏమిటని ప్రశ్నించారు. స్వంత పనులకు సిబ్బందిని ఉపయోగించుకోవడం జరుగుతుందని తెలిపారు. నాపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడానికి వార్డు సభ్యుల సంతకాలు ఫోర్జరీ చేసి ఫిర్యాదు చేసినట్లు కార్యదర్శి అహ్మద్ వివరించారు. గ్రామంలో పలు వీధుల్లో వెలుగుతున్న విద్యుత్ దీపాలను తొలగించి సర్పంచ్ తన ఇంట్లో పెట్టుకున్నాడని గ్రామస్తులు తెలిపారు. నర్సరీలో పెంచిన మొక్కలు గ్రామంలో ప్రతి ఇంటికి పంచాల్సినవి కేవలం కొన్ని మొక్కలు పంచి ఎక్కువ మొత్తంలో ఉన్న మొక్కలను నర్సరీలో ఎండబెట్టారని గ్రామంలో పిచ్చి మొక్కలకు గడ్డి మందు కొట్టిన సిబ్బందిలో ఒకరికి తీవ్ర అస్వస్థతకు గురికావడంతో ఖమ్మం ప్రైవేట్ హాస్పటల్‌లో చూపించుకోవడం జరిగిందని సుమారు రూ.40వేలు ఖర్చు అయ్యాయని సర్పంచ్ కేవలం రూ.10వేలు ఇచ్చి చేతులు దులుపుకున్నాడని సిబ్బంది చెప్పారు. మీరు చెప్పిన ప్రతి అంశాన్ని రాతపూర్వకంగా ఇస్తే విచారణ పూర్తి చేసి నివేదిక ఉన్నత అధికారులకు పంపిస్తానని ఎంపిఓ తెలిపారు.

## యుటిఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులుగా సూర్యప్రకాష్, ప్రేమయ్య

**ప్రజాపక్షం/తుంగతుర్తి :** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) సూర్యాపేట జిల్లా, తుంగతుర్తి మండల నూతన అధ్యక్ష కార్యదర్శులుగా మందడి సూర్యప్రకాష్, పాలవెల్లి ప్రేమయ్యలు ఎన్నికయ్యారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మల్లెపాక రవీందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల మహాసభలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం వారి హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడే సంఘం యుటిఎఫ్ అన్నారు. ఎన్నికల నిర్వాహకులుగా జిల్లా అధ్యక్షులు సోం బాబు, జిల్లా కన్వీనర్ వెలుగు రమేష్ వ్యవహరించారు. మిట్టగడుపుల రమేష్, భీమనపల్లి శ్రీనివాస్, పాలకుర్తి ఎల్లయ్య, గణేష్ పాల్గొన్నారు.







## ధ్యాన మందిరంలో వసతులు కల్పించండి

**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటికేంద్రంలోని ఋషి సంస్కృతి యోగ కేంద్రం నిత్య సాధన యోగ ధ్యాన మందిరం దగ్గర మౌలిక వసతులను కల్పించాలని కోరుతూ నిత్య యోగ ధ్యాన సాధకులు బుధవారం రోజున స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ పందిరి గీతారమేష్, కమీషనర్ గురులింగంలను కలిసి ధ్యాన మందిరం కమిటి అధ్యక్షులు మాస శ్రీనివాస్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. యోగా కేంద్రం వరకు సిసి రోడ్డు నిర్మించాలని, విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేసి వీధి దీపాలు అమర్చాలని, ధ్యాన మందిరం చుట్టూ ప్రహరీ గోడను ఏర్పాటు చేయాలని, సాధకులకు ప్రస్తుతం ఉన్న హాల్ సరిపోక ఇబ్బందులు ఎదుర్కొంటున్న దృష్ట్యా భవన విస్తరణకు కృషి చేయాలని వారు విజప్తి చేశారు. మున్సిపల్ చైర్మన్ ఆరు నెలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యోగా సాధకులు బూరుగు కృష్ణయ్య, నారబోయిన శ్రీనివాస్, కంచర్ల ఈశ్వరయ్య, నీల సత్యనారాయణ, పొన్నం లక్ష్మ య్య, గాదె ఎల్లేష్, దాడి అరుణ కోనేటి సాయిరాం తదితరులున్నారు.

## 1వ వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్‌లో చేరిక



**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటికి చెందిన 1వ వార్డు కౌన్సిలర్ నాగిళ్ళ సుధాకర్ బుధవారం పట్టణంలో జరిగిన పట్టణ కాంగ్రెస్ పార్టీ సర్వసభ్య సమావేశంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పోకల దేవదాసు సుధాకర్‌కు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గత మున్సిపల్ ఎన్నికల్లో 1వ వార్డు నుండి స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేసిన సుధాకర్ అత్యధిక మెజార్టీతో విజయం సాధించారు. ట్రాన్స్‌జెండర్‌గా ఎన్నికల్లో పోటీ చేసి కౌన్సిలర్‌గా గెలుపొందడం అప్పట్లో సంచలనం సృష్టించింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పందిరి గీతారమేష్, వైస్ చైర్‌పర్సన్ గుండెబోయిన లక్ష్మి సైదులు, మండల పార్టీ అధ్యక్షులు జడల చిన్నమల్లయ్య, పట్టణ అధ్యక్షులు ఎద్దులపురి కృష్ణ పాల్గొన్నారు.

## మహాలక్ష్మమ్మ తల్లి విగ్రహం అందజేసిన జాలే బ్రదర్స్

**ప్రజాపక్షం/చందంపేట;** ఆపదలో ఉన్న వారికి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తమ వంతుగా సహకారం అందిస్తూ సోదరులు జాలే నర్సింహారెడ్డి, తిలక్‌రెడ్డి సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. చందంపేట మండలంలోని సేవాలాల్ తండా గ్రామంలో నూతనంగా నిర్మించిన సేవాలాల్ ఆలయానికి సుమారు రూ. 65వేల విలువ గల శ్రీశ్రీశ్రీ మహాలక్ష్మమ్మ తల్లి విగ్రహాన్ని అందజేశారు. గ్రామస్థులు కోరిన వెంటనే స్పందించిన జాలే నర్సింహారెడ్డి, తిలక్‌రెడ్డిలు విగ్రహా ఏర్పాటుకు సహకరించడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ, జాలే నర్సింహారెడ్డి, తిలక్‌రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం చిత్రియాల గ్రామంలో భగత్ సింగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొలువుదీరనున్న దుర్గామాత విగ్రహా ఏర్పాటుకు జాలే నర్సింహారెడ్డి, తిలక్‌రెడ్డిలు రూ. 50వేలను అందజేశారు. గ్రామాలో అధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలకు అండగా నిలవడం అభినందనీయం అని పలువురు జాలే నర్సింహారెడ్డి, తిలక్‌రెడ్డిలను కొనియాడారు. ఈకార్యక్రమంలో బావోజీ సూర్య, తిరుపతిరెడ్డి, శ్రీను, ఆంజనేయులు, జబ్బర్, స్వామి, మంగు, అభి, అరుణ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.





## రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన క్లియో స్పోర్ట్స్ క్రీడాకారులు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఈనెల 10నుంచి రాజన్న సిరిసిల్లలో జరగనున్న రాష్ట్ర స్థాయి అండర్17 బాలికల క్రికెట్ పోటీలకు ఉమ్మడి నల్లగొండ జిల్లా టీంకు మిర్యాలగూడ పట్టణంలోని క్లియోస్పోర్ట్స్ క్రీడా కారిణీలు ఎం.బృహతి, ఎం.యోక్ష్మ, బి.మేఘనశ్రీ, జి.పుష్పలతలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా ఎస్‌జీఎఫ్ సెక్రటరీ నామిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ నల్లగొండ జిల్లా అండర్ 17 బాలికల సెలక్షన్స్‌కు సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, నల్లగొండ క్రీడాకారులు 60 మంది పాల్గొనగా క్లియో స్పోర్ట్స్ క్రీడాకారణిలు ఉమ్మడి నల్లగొండ జిల్లాకి ఎంపిక అవడం ఎంతో గర్వ కారణమన్నారు. కార్యక్రమంలో పట్టణ ఎస్‌జీఎఫ్ సెక్రటరీ యుగేందర్, సూర్యాపేట జిల్లా ఎస్‌జీఎఫ్ సెక్రటరీ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన జాలే నర్సింహారెడ్డి



**ప్రజాపక్షం/చందంపేట;** చందంపేట మండలం వరుస రోడ్డు ప్రమాదాలు తీవ్ర విషాదాన్ని నింపాయి. రోడ్డు ప్రమాదాలు, పాముకాటు ఘటనల్లో మృత్యు వాత పడడం బాధకరం అని చందంపేట పిఏసిఎస్ చైర్మన్ జాలే నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం దేవరకొండ మండల పరిధిలోని మడమడక గేటు వద్ద జరిగిన ప్రమాదంలో పోలేపల్లి గ్రామానికి చెందిన కోటేష్, పెద్దమునిగల్ గ్రామానికి చెందిన అంజయ్య మృతి చెందిన విషయం తెలుసుకున్న జాలే నర్సింహారెడ్డి బుధవారం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో మృతదేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కాట్రావత్ తండాకు చెందిన హర్యనాయక్ మంగళవారం పాముకాటుకు గురై మరణించడంతో జాలే నర్సింహారెడ్డి కాట్రావత్‌తండాకు వెళ్ళి హర్యనాయక్ పార్ధివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబసభ్యులను పరామర్శిచి, రూ. 10వేలను ఆర్థిక సాయంగా అందజేశారు.

## బతుకమ్మ ఉత్సవాల ఏర్పాట్లు ప్రారంభం

**ప్రజాపక్షం/అర్వపల్లి :** మండలంలోని రామన్న గూడెం గ్రామంలో బతుకమ్మ ఉత్సవాల నిర్వహణ కోసం బతుకమ్మ వేదిక సిసి పనులను గ్రామ సర్పంచ్ కర్నాటి వెంకన్న బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లింగంపల్లి రవీందర్, పంచాయితీ కార్యదర్శి సుధాకర్, నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, కర్నాటి మురళి, హమీద్, రేఖల సైదులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



## మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత



**ప్రజాపక్షం/అనంతగిరి:** మండల పరిధిలోని శాంతి నగర్‌లో రూ. 14.98 కోట్లతో 15వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో నిర్మించనున్న గోదాములకు కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి భూమిపూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యం, ఇతర వ్యవసాయ ఉత్పత్తులను సురక్షితంగా నిల్వ చేసేందుకు అవసరమైన మౌళిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. భారీ నిల్వ సామార్థ్యంతో గోదాముల నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంత రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టి, నిర్ణిత గడువులోగా పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకరావాలని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వాడకుప్పల ఉమా లింగయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాస రెడ్డి, మాజీ ఎంపిపి చుండూరు వెంకటేశ్వరరావు, బాబునాయక్, బద్దం కృష్ణారెడ్డి, నర్సిరెడ్డి, వేనేపల్లి వెంకటేశ్వరరావు, సంబంధిత శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 15లోపు ప్రకటన చేయాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** కేంద్ర ప్రభుత్వం భారత పార్లమెంట్ సాక్షిగా మంజూరు చేసిన శంషాబాద్ నుండి జాతీయ రహదారి 65 సమాతంరంగా సూర్యాపేట మీదుగా చెన్నై వెళ్లే బుల్లెట్ ట్రైన్‌ను మొదటి సర్వే ప్రకారము యధావిధిగా కొనసాగించాలని ఈ విషయమై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆమోదం తెలుపుతూ అక్టోబర్ 15 లోపు ప్రకటన చేయాలని బుల్లెట్ రైలు, రైల్వే కారిడార్ సాధన పోరాట కమిటి కేంద్ర, ప్రభుత్వానికి అల్టిమేట్ జారీ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బుల్లెట్ ట్రైన్ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన తర్వాత అలైన్మెంట్‌ను మార్చేందుకు కుట్ర పనుతున్న దొంగలు బయటకు రావాలని వారన్నారు. కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండి బుల్లెట్ ట్రైన్ పక్కతోవ పట్టిస్తున్న వారిని బహిరంగంగా విమర్శించలేని పార్టీలు మల్ల గుల్లాలు పడుతున్నారని అలైన్మెంట్ మార్చిన వారిపై ఉద్యమం కొనసాగించేందుకు అడుగులు ముందుకు వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్, నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, నిమ్మ ల శ్రీనివాస్ గౌడ్, రమణాచారి, ధర్మార్జున్, మల్లు నాగార్జున్ రెడ్డి, కర్నాటి కిషన్, డేవిడ్ కుమార్, కొత్తపల్లి శివకుమార్, బూర వెంకటేశ్వర్లు, భూపతి రా ములు, వెలుగు వనిత, సట్టు నాగయ్య పాల్గొన్నారు.



## జనగణనలో ఒబిసి కాలాన్ని చేర్చాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కేంద్ర ప్రభుత్వం నిర్వహించే జనగణనలో ఎస్సీ, ఎస్టీలతో పాటు ఓబీసీ కాలాన్ని తప్పనిసరిగా చేర్చాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ కోరారు. బుధవారం ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో అక్టోబర్ 8న నిర్వహించే జాతీయ అఖిల పక్ష ఓబీసీ సమావేశంలో పాల్గొనేందుకు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి తెలంగాణ ఎక్స్‌ప్రెస్‌లో బీసీ శ్రేణులతో కలిసి ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కేంద్ర ప్రభుత్వం ఓబీసీ కులగణన చేపడతామని హామీ ఇచ్చి ప్రస్తుతం ఆ మాటను పక్కన పెట్టడం సరికాదని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఓబీసీ లెక్కింపు చేపట్టేలా చూడాల్సిన ఇతర రాజకీయ పార్టీలు ప్రేక్షక పాత్ర వహించడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.దేశంలో బీసీ వర్గానికి చెందిన నరేంద్ర మోడీ ప్రధానిగా ఉన్నప్పటికీ బీసీల ప్రధాన సమస్యలు పరిష్కారం కాకపోవడం విచారకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం అధ్యక్షుడు తాటి కొండ విక్రమ్, యువజన సంఘం అధ్యక్షుడు కనకాల శ్యామ్, మహిళా సంఘం అధ్యక్షురాలు మణి మంజరి, బండిగారి రాజు, గౌతమి స్వర్ణ, బీసీ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల ఆకాంక్షల నెరవేర్చే లక్ష్యంగా పనిచేద్దాం



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** మలిదశ తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేర్చుట లక్ష్యంగా పనిచేద్దామని యంటియుకే సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పోకల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో మలిదశ తెలంగాణ ఉద్యమకారులచే నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 14 ఏళ్ల పాటు అలుపెరగని పోరాటంతో ఉద్యమకారుల కుటుంబ జీవితాలు అస్తవ్యస్తమయాయని, వారి చెమట చుక్క, రక్తపు మరక అనవాళ్లతో అందలమెక్కిన నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారులను ఉరికంబుమెక్కించిందన్నారు. ఏ కాంగ్రెస్ పార్టీ అయితే పడగొట్టామో అదే పార్టీ ఈ రోజు ఉద్యమకారులకు గుర్తింపుని ఇవ్వడంతో ముందుకు రావడం హర్షించదగగ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో మేకపోతుల నర్సయ్య, వీరంరెడ్డి శంబిరెడ్డి, పంగ వీరయ్య, కారింగుల రామయ్య, ఎడవెల్లి బాటసారి, బెల్లంకొండ శేఖర్, పిడమర్తి రాజు, బొమ్మ నాగరాజు, అనంతు చంద్రయ్య, సప్పిడి శంబిరెడ్డి, గోపాల్‌రెడ్డి, రాతికింది వీరస్వామి, పొలిశెట్టి రామయ్య, గుగులోతు హేమ్లనాయక్, వెంకటరెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## వేణుగోపాల్‌కు ఘన సన్మానం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** హైదరాబాద్‌లోని రవీంద్రభారతి ప్రాంగణంలో అక్టోబర్ 2వ తేదీన రాష్ట్రస్థాయి ఉత్తమ ప్రిన్సిపల్ పురస్కారాన్ని అందుకున్న మిర్యాలగూడ నాగార్జున బిఎడ్ కళాశాల ప్రిన్సిపల్ మారెబోయిన వేణుగోపాల్‌ను కళాశాలలో ఘనంగా సత్కరించారు. బుధవారం కళాశాల కరెస్పాండెంట్ అనుముల మధుసూదన్‌రెడ్డి నేతృత్వంలో సహ అధ్యాపకులు, చాత్రోపాధ్యాయులు కలిసి ఈ ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరెస్పాండెంట్ అనుముల మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ నిరంతరం వృత్తి పట్ల క్రమశిక్షణ, నిబద్ధత, అంకితభావంతో పనిచేసే వేణుగోపాల్ ఈ ప్రతిష్టాత్మక రాష్ట్రస్థాయి పురస్కారానికి పూర్తి అర్హుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు బాల్ రెడ్డి, శ్రీనివాస్, ఝాన్సీ, శారద తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలి




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే సందేశాలు, ఫోన్ కాల్స్ పట్ల తీవ్ర జాగ్రత్తగా ఉండాలని, సోషల్ మీడియాను అత్యంత బాధ్యతాయుతంగా వినియోగించాలని మిర్యాలగూడ వన్ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు సూచించారు. బుధవారం కేఎన్‌ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ నేరాలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ మల్గిరెడ్డి భీమార్జున రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మారుతున్న డిజిటల్ యుగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని తమ చదువులకు సద్వినియోగం చేసుకోవడంతో పాటు సైబర్ నేరాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండటం ఎంతైనా అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమానంతరం సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త వహిస్తామని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు నాగరాజు, రవీందర్, లింగరాజు, పోలీస్ శాఖ అధికారులు శ్రీనివాస్, సైదులు, ప్రసాద్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటాం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ పట్టణంలోని 6వ వార్డు ఇందిరమ్మ కాలనీ లేఅవుట్ 2 పరిధిలో నివాసముంటున్న కాంగ్రెస్ నాయకుడు నక్క వెంకటేశ్వరరావు ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. బుధవారం ఈ విషయాన్ని తెలుసుకున్న 6వ వార్డు కౌన్సిలర్ అడోత్ అశోక్‌నాయక్, పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి తమ పార్టీ శ్రేణులతో కలిసి బాధితుడి నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర రావు ఆరోగ్య పరిస్థితి గురించి, అందిస్తున్న వైద్య చికిత్స వివరాల గురించి కుటుంబ సభ్యులను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. బాధితుడి కుటుంబానికి ధైర్యం చెప్పి, తక్షణ సహాయం కింద సొంత నిధులతో ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకట కృష్ణ, పార్టీ సీనియర్ నాయకులు, వార్డు పెద్దలు బిఎల్ఆర్ బ్రదర్స్, స్థానిక కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.





## స్మార్ట్ రేషన్ కార్డుతో మరింత ఆహార భద్రత

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : స్మార్ట్ రేషన్ కార్డుతో రాష్ట్ర ప్రజలకు మరింత ఆహార భద్రత ఉంటుందని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను పంపిణీ చేస్తామని పోచంపల్లి మున్సిపాలిటీ చైర్ పర్సన్ తడక వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. ప్రజా పాలనలో భాగంగా పోచంపల్లి మున్సిపాలిటీ డై హౌస్ ప్రాంగణంలో బుధవారం ఆయన 9వ వార్డు కౌన్సిలర్ జింకల లావణ్య యాదగిరి ముదిరాజ్ తో కలిసి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వంగూరి పాండు ఆధ్వర్యంలో జరిగిన పంపిణీ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు మార్కండేశ్వర స్వామి దేవాలయం సీత సత్యనారాయణ చేనేత కార్మిక సంఘం సహాయ కార్యదర్శి బిట్ల గణేష్, కొయ్యడ నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సేవకు ప్రతి రూపం అమ్మనాన్న ఫౌండేషన్



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** ః సేవకు ప్రతి రూపంగా అమ్మనాన్న ఫౌండేషన్ ముందుంటుందని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, ఫౌండేషన్ చైర్మన్ పెరుమాళ్ళ శ్రీనివాస్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన పారిశుద్ధ్య కార్మికురాలు జెట్టి పద్మ కుమారుడు నరేష్ ఇటీవల జారిపడటంతో మోకాళ్ళులో నరాలు చిట్లి నడవలేని స్థితిలో ఉన్నాడు. ఆపరేషన్ చేసేందుకు లక్షన్నర రూపాయల వరకు కావాల్సి ఉండగా అమ్మనాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.10వేల ఆర్థిక సహాయాన్ని బుధవారం బాధిత కుటుంబానికి అందజేసి మాట్లాడారు.

## ఆన్‌లైన్ మోసాలతో జాగ్రత్త..గోప్యతే రక్షణ

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : సైబర్ నేరాల నియంత్రణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అవసరమని ఆన్లైన్ మోసాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉంటే అదే మనల్ని రక్షిస్తుందని చౌటుప్పల్ సిఐ సతీష్ రెడ్డి విద్యార్థులకు యువకులకు సూచనలతో దిశా నిర్దేశం చేశారు. పోచంపల్లి మండలం దేశ్ ముఖి గ్రామంలోని విజ్ఞాన్ కళాశాలలో బుధవారం విద్యార్థులకు సైబర్ నేరాలపై ఆయన సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సైబర్ నేరాల వల్ల కలిగే నష్టాలు, ఆన్లైన్ మోసాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సోషల్ మీడియాను సురక్షితంగా వినియోగించడం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 ఫోన్ చేసి సహాయం తీసుకోవాలని కోరారు. పోచంపల్లి స్టేషన్ హౌస్ ఆఫీసర్ జె జగన్ యాదవ్ ఉమెన్ ఎస్సై లైలా, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, మురళీధర్ రెడ్డి, కానిస్టేబుల్ షరీఫ్, సాయి, సరస్వతి ఉన్నారు.



## మలిదశ తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం న్యాయం చేయాలి



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** మలిదశ తెలంగాణ ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేయాలని సిపిఐ రాష్ట్ర కమిటి సభ్యుడు దూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం నేరేడుచర్లలో సిపిఐ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వం సుమారు 9 సంవత్సరాలు పైగా అధికారంలో ఉండి మలిదశ ఉద్యమకారులను పట్టించుకోలేదన్నారు. వారికి ప్రభుత్వం నుంచి ఎ లాంటి సహాయ సహకారాలు అందలేదని మలిదశ ఉద్యమకారులు ఎందరో కేసులపాలై లాఠీ దెబ్బలు తిన్నారని కొంతమంది జైలు కూడా వెళ్లారని వికలాంగులుగా మారారని అన్నారు. కనీసం ఈ ప్రభుత్వమైనా వారికి న్యాయం చేస్తుందనే నమ్మకంతో మలిదశ ఉ ద్యమకారులు ఉన్నారని అన్నారు. వారికి 250 గజాల స్థలంతో కూడిన ఇల్లు ఉచిత బస్సు పాస్ సౌకర్యం, పది లక్షల వరకు ఆరోగ్య బీమా, నెలకు ఐదువేల పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. నియోజకవర్గంలో ఉద్యమకారులను గుర్తించి నియోజకవర్గ కేంద్రంలో పణిగిరి సీతరామచంద్రస్వామి గట్టు మీద నిర్మించిన ఇళ్లలో ఉద్యమకారులందరికి ఇళ్లు కేటాయించాలని కోరారు. ఈ సమావేశంలో కత్తి శ్రీనివాసరెడ్డి, రావుల సత్యం, అమరారపు పున్నయ్య, ముత్యాల భాస్కర్, కొమ్రాజు వెంకట్, బెల్లంకొండ గోవిందు పాల్గొన్నారు.

## డి-ఫామ్ భూముల పరిరక్షణకు బాధితుల ధర్నా



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** డిఫామ్ పట్టాల ద్వారా గతంలో నిరుపేద కుటుంబాలకు సాగు చేసుకునేందుకు ప్రభుత్వం కేటాయించిన భూములను అక్రమంగా అక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని, భూములు కోల్పోయిన బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు కొంతకాలంగా బాధితులు నిరంతరాయంగా ధర్నా నిర్వహిస్తున్నారు. బాధితుల కథనం ప్రకారం డీఫామ్ పట్టాల ద్వారా భూములు పొందిన కొంతమంది నిరుపేద కుటుంబాలు వారసత్వ వివాదాలు, ఇతర కారణలతో గ్రామాన్ని విడిచి వెళ్లిన సమయంలో ఇదే అదునుగా తీసుకుని కొందరు వ్యక్తులు వారి భూములను అక్రమించుకున్నారని ఆరోపించారు. స్థానిక రెవిన్యూ అధికారులు, రాజకీయ నాయకుల అండదండలతో భూములు అన్యాక్రాంతానికి గురయ్యారని ఆరోపించారు. ఈ భూముల సమస్యపై సిపిఐ నాయకుడు బాదె నర్సయ్య బాధితుల తరుపున గతంలో తెలంగాణ హైకోర్టును అశ్రయించి న్యాయపోరాటం చేసినట్లు బాధితులు తెలిపారు. హైకోర్టు బాధితులకు అనుకూలంగా అదేశాలు జారీ చేసినప్పటికీ ఆ అదేశాలను అమలు చేయకుండా భూ అక్రమణదారులకు అధికారులు సహకరిస్తున్నారని వారు ఆరోపించారు. బాధితులకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు, ఉన్నతాధికారులు తమకు అండగా నిలవాల్సిన సమయంలో భూ అక్రమణదారులకు సహకరిస్తున్నారని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపధ్యంలో బుధవారం బహుజన ముక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, నల్లగొండ పార్లమెంట్ అభ్యర్ధి సిరిశాల శ్రీనివాస్ తహసిల్దార్ కార్యాలయం వద్ద కొనసాగుతున్న బాధితుల ధర్నాను సందర్శించి, బాధితులకు సంఘిభావం తెలిపి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## ప్రజలను వంచిస్తున్న దగా కోరు ప్రభుత్వం



**ప్రజాపక్షం/కోదాడ:** అవినీతి అబద్దాలతో దగా కోరు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను అన్ని రకాలుగా వంచిస్తుందని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బుధవారం కోదాడలో తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ ఈఆర్‌సి ద్వారా ట్రూ యాప్‌తో 5400 కోట్ల విద్యుత్ బారాన్ని ప్రజలపై మోపి బలవంతపు వసూళ్లకు కుట్ర పన్నుతుందని విమర్శించారు. ప్రస్తుత కరువు కాలంలో సాగునీరు, కరెంట్, యూరియా, రైతుబంధు లేక రైతులు అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో జనరేటర్లు లేకుండా రెప్పపాటు అంతరాయం లేకుండా 24 గంటల పాటు ఉచిత విద్యుత్ అందిస్తే నేడు రైతులు తమ పంటను కాపాడుకోవాడానికి రోజు వేల రూపాయలు ఖర్చు చేసి డిజిల్ పోసుకోవాల్సిన దుస్థితిదాపురించిందన్నారు. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచితం అని చెప్పి, 201 యూనిట్లు దాటితే మొత్తం బిల్లు కట్టించుకుంటూ సామాన్య ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించడం ద్వారా చెంపపెట్టులాంటి తీర్పు ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎస్‌కె నయీం, తొగరు రమేష్, సుంకర అజయ్‌కుమార్, భూపాల్‌రెడ్డి, జానకిరామచారి, నర్సిరెడ్డి, బత్తుల ఉపేందర్ పాల్గొన్నారు.

## ఏండ్ల నాటి భూ సమస్యలు పరిష్కారం




**ప్రజాపక్షం/మోతె** ః ఏండ్ల నాటి భూ సమస్యలు రీసర్వేతో పరిష్కారం కానున్నట్లు తహశీల్దార్ యం. వెంకన్న అన్నారు. బుధవారం మండలంలోని మామిళ్ళగూడెం గ్రామ పంచాయితీ ఆవరణలో సింగరేణిపల్లి గ్రామ రెవెన్యూ శివారులో గల రైతులకు భూముల రీసర్వేపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్య అతిధిగా మాట్లాడుతూ సింగరేణిపల్లి గ్రామాల పరిధిలోని భూముల సర్వే నంబర్లకు రీసర్వే ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. రైతులందరు అధికారులకు సహకరించి సర్వే ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొరవి నాగమణి, ఆర్‌ఐలు కరుణాకర్ రెడ్డి, రమేష్, పంచాయితీ కార్యదర్శి కవిత, జిపిఓ ప్రవీణ్, రైతులు పాల్గొన్నారు.

## చండూరు మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా శివనారి

**ప్రజాపక్షం/చండూరుః** కాంగ్రెస్ పార్టీ చండూరు మండల ప్రధాన కార్యదర్శిగా బంగారిగడ్డ గ్రామానికి చెందిన సుంకరి శివనారి నియమితులయ్యారు. ఈ సందర్భంగా శివనారి మాట్లాడుతూ చండూరు మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి ,సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళి వాటి ద్వార ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను వివరించేందుకు కృషి చేస్తానని అన్నారు. తనను మండల ప్రధాన కార్యదర్శిగా నియమించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పున్న కైలాస్ నేతకు ,అందుకు సహకరించిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మేకల సాగర్‌రెడ్డి, కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు పల్లె వెంకన్నకు , కాంగ్రెస్ మాజీ జిల్లా కార్యదర్శి ఇరిగి రాజుకు , మండల నాయకులకు సుంకరి శివనారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ముందస్తు బతుకమ్మ సంబరాలు



**ప్రజాపక్షం/నూతనకల్ (మద్దిరాల)** ః మద్దిరాల మండలం పోలుమల్ల పిఎంశ్రీ పాఠశాలలో హెచ్‌ఎం సయ్యద్ జహీర్ ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తీరొక్క పూలతో అందంగా బతుకమ్మలను పేర్చారు. అనంతరం గౌరమ్మను ప్రతిష్టించి బతుకమ్మల చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ సందడి చేశారు. వివిధ రకాల పూలతో రంగురంగులుగా పేర్చిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం అందంగా పేర్చిన బతుకమ్మల్లో ఉత్తమంగా నిలిచిన వాటికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ఎంపిక చేశారు. విజేతలకు ఎంఈఓ కట్ల రవికుమార్ బహుమతులను అందజేసి అభినందించారు. కాంప్లెక్స్ హెచ్‌ఎంలు షరీఫున్నీసా బేగం, కవిత, శకుంతల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విపక్షాల గొంతు నొక్కుతున్న కేంద్రం



**ప్రజాపక్షం/నకిరేకల్:** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విపక్షాల గొంతు నొక్కేందుకు నిరంకుశంగా వ్యవహరిస్తోందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ ఆరోపించారు.బుధవారం నకిరేకల్ విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో అవకతవకలు, ఈసీఐ నెట్ సాఫ్ట్‌వేర్ అంశాలపై ప్రశ్నించేందుకు శాంతియుతంగా ర్యాలీగా వెళ్తున్న లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, ఏఐసీసీ కార్యదర్శి ప్రియాంకగాంధీ, ఇండియా కూటమి ఎంపీలను అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు.ప్రధాన ఎన్నికల కమిషనర్ నిష్పాక్షికంగా వ్యవహరించడంలో విఫలమయ్యారని విమర్శించారు.సమావేశంలో కాంగ్రెస్ నాయకులు సీహెచ్.రాజశేఖర్,వి.గిరి,సి.సైదులు,సాయి, నాగరాజు, యూసుఫ్,సతీష్ పాల్గొన్నారు.

## మండల నూతన కాంగ్రెస్ కమిటీకి అభినందనలు

**ప్రజాపక్షం/నాంపల్లి** : మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె కృష్ణారెడ్డి కృషితో నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ బాధ్యతలు చేపట్టింది.నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఉపాధ్యక్షులు, పధాన కార్యదర్శులు,కార్యదర్శులు,కార్యవర్గ సభ్యులందరికీ మండల పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.నూతనంగా నియమితులైన ప్రతి ఒక్కరూ పార్టీ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ నాంపల్లి మండల ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. నూతన కమిటీ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీకి,జిల్లా కమిటీకి మరోసారి అభినందనలు తెలిపారు.



## డిప్యూటీ సీఎం భట్టిని కలిసిన వేముల వీరేశం

**ప్రజాపక్షం/నకిరేకల్ :** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను ప్రజాభవన్ లోని ఆయన నివాసంలో బుధవారం నకిరేకల్ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ వేముల వీరేశంతో కలిసి కాంగ్రెస్ నాయకులు,బిజిఆర్ ఫౌండేషన్ చైర్మన్ బచ్చుపల్లి గంగాధర్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రికి వారు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## అర్హులకు ఉచిత సన్నబియ్యం



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ షాపు ద్వారా ఆరు కేజీల బియ్యం సరఫరా చేస్తుందని మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల సందీప్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ కమిషనర్ నాగరాజు, 7వ వార్డు కౌన్సిలర్ వాస జ్యోతి శేఖర్, 8వ వార్డు కౌన్సిలర్ తాళ్ల లావణ్య సురేష్‌రెడ్డితో కలిసి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్‌కార్డులను అందజేశారు. ఈసందర్భంగా వైస్ చైర్మన్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఇంజమూరి శ్రీకాంత్, అబ్దుల్ ఖలీమ్, డీలర్ స్వప్న పాల్గొన్నారు.

## కార్యకర్తల కుటుంబాలకు అండ



**ప్రజాపక్షం/అర్వపల్లి :** కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండలంలోని బొల్లంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కేశగాని మహేశ్వర్ గౌడ్ ఇటీవల మృతి చెందాడు. బుధవారం ఎమ్మెల్యే వారి కుటుంబీకులను పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుడిపల్లి మధుకర్ రెడ్డి, వెల్పుల రమేష్, వీరస్వామి, అవిలయ్య, విద్యాసాగర్ పాల్గొన్నారు.

## పిఆర్‌టియు టిఎస్ కార్యవర్గంలో నకిరేకల్‌కు చోటు

**ప్రజాపక్షం/నకిరేకల్ :** జిల్లా కేంద్రంలో బుధవారం జరిగిన పిఆర్‌టియుటిఎస్ జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో నకిరేకల్ మండలానికి చెందిన పలువురు నాయకులు జిల్లా నూతన కార్యవర్గంలో కీలక బాధ్యతలకు ఎన్నికయ్యారు.జిల్లా అసోసియేటివ్ అధ్యక్షులుగా గుండగాని రవిశంకర్ గౌడ్, ఎండి అబ్దుల్ రెహ్మాన్, పిల్లలమర్రి సతీష్ కుమార్ ఎన్నికయ్యారు.జిల్లా ఉపాధ్యక్షులుగా ముసుకు వెంకటయ్య,మార్త రాములు బాధ్యతలు చేపట్టారు. నకిరేకల్ నుండి జిల్లా స్థాయి కీలక పదవులకు ఎన్నికైన ఉపాధ్యాయ నాయకులను పిఆర్‌టియు మండల శాఖ అధ్యక్షులు ఒట్టె సైదులు, ప్రధాన కార్యదర్శి చిక్కుల సుధాకర్ అభినందించారు.

## శాంతిగూడెంలో గ్రామ, యూత్ కాంగ్రెస్, బూత్ కమిటీల ఎన్నిక

**ప్రజాపక్షం/దేవరకొండ;** కాంగ్రెస్ పార్టీని క్షేత్ర స్థాయి నుండి మరింత బలోపేతం చేసేందుకు గ్రామస్థాయిలో పార్టీ కమిటీలను పటిష్టంగా ఏర్పాటు చేస్తున్నామని దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. ఎంఎల్‌ఏ ఆదేశాల మేరకు, డిండి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు ముత్యాల శశిధర్‌రెడ్డి సూచనలతో, గ్రామ సర్పంచ్ చింతలపూడి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో శాంతిగూడెంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ, యూత్ కాంగ్రెస్, బూత్ కమిటిల ఎన్నికలు నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన కమిటి సభ్యులను ఎంఎల్‌ఏ బాలునాయక్ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి, అభినందించారు. శాంతిగూడెం కాంగ్రెస్ కమిటి గౌరవ అధ్యక్షులుగా తెల్లూరి వెంకటేశ్వరరెడ్డి, అధ్యక్షులుగా గణితి వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రటరీగా విజయారెడ్డి,



ఉపాధ్యక్షులుగా అనంతయ్య, ప్లాస్‌బి, లాలు, కోశాధికారిగా పోల్‌రెడ్డి, సెక్రటరీగా శేఖర్‌రెడ్డి, సహాయ సెక్రటరీగా వెంకటేశ్వర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా కోటయ్య, నరసయ్య, విజయరెడ్డి, శ్రీనివాసులు, నారాయణరెడ్డి, యూత్ గ్రామశాఖ గౌరవ అధ్యక్షులుగా చంద్రయ్య, అధ్యక్షులు మణికంఠ, ఉపాధ్యక్షులుగా హరీష్‌రెడ్డి, సహాయ కార్యదర్శిగా రామకృష్ణ, కార్యదర్శిగా శివకోటిరెడ్డి, కోశాధికారిగా మధు, బూత్ కమిటి సభ్యులుగా పిచ్చయ్య, మల్లారెడ్డి, శేఖర్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, కొండల్‌లు ఎన్నికయ్యారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



**ప్రజాపక్షం/వలిగొండ :** డిజిటల్ లావాదేవీలు పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. రవి సూచించారు. బుధవారం వలిగొండ పట్టణ కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించే వాల్ పోస్టర్ను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సీఐ రవి మాట్లాడుతూ గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని సూచించారు. బ్యాంకు అధికారులమంటూ ఫోన్ చేసి ఒటిపి, ఏటీఎం కార్డు, బ్యాంకు ఖాతా తదితర వివరాలు అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ వెల్లడించవద్దని తెలిపారు. సైబర్ మోసాల్లో వేగంగా ఫిర్యాదు చేయడం ద్వారా నష్టాన్ని తగ్గించే అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై ఎం. శ్రీకాంత్రెడ్డి, పోలీసు సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కాటేపల్లి వద్ద కారు, బొలెరో ఢీ

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** మోటకొండూరు మండలంలోని రాయిగిరి మోత్కూర్ ప్రధాన రహదారి పై కాటేపల్లి వంతెన వద్ద బుధవారం మధ్యాహ్నం రోడ్డు ప్రమాదం జరిగింది. కాటేపల్లి నుంచి వస్తున్న కారు, ఆత్మకూరు వైపు నుంచి వస్తున్న బొలెరో వాహనం ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో రెండు వాహనాలు ధ్వంసం కాగా, ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. కారును ఆత్మకూరుకు చెందిన మజ్జిగ నరేష్ నడుపుతుండగా, బొలెరోను సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మండలం కృష్ణారెడ్డిపేటకు చెందిన



ఎండీ సమద్ ఖురేషీ నడుపుతున్నట్లు గుర్తించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మోటకొండూర్ ఎస్ఐ కుమారస్వామి యాదవ్ తెలిపారు.

## ప్రమాదకరమైన ఇనుప స్తంభాల సమస్య పరిష్కారం




**ప్రజాపక్షం/తుర్కపల్లి :** దత్తాయిపల్లి గ్రామంలో గత కొన్నేళ్లుగా ప్రజలను ఇబ్బంది పెడుతున్న ఇనుప విద్యుత్ స్తంభాల సమస్యలకు ఎట్టకేలకు పరిష్కారం లభించిందని, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గ్రామంలో మార్నింగ్ వాక్‌లో భాగంగా గ్రామంలో పర్యటించిన సందర్భంలో ట్రాన్స్ఫార్మర్ షిఫ్టింగ్, ప్రమాదకరంగా ఉన్న ఇనుప స్తంభాల సమస్యను గుర్తించి, వెంటనే సమస్య పరిష్కరించాలని అధికారులను ఆదేశించారని, ఆ మేరకు తుర్కపల్లి విద్యుత్ శాఖ ఏఈ బిక్షపతి, గ్రామ సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ ఆధ్వర్యంలో ట్రాన్స్ఫార్మర్ షిఫ్టింగ్ పనులు, ప్రమాదకరంగా ఉన్న 11 ఇనుప విద్యుత్ స్తంభాలను తొలగించి, వాటి స్థానంలో కొత్త సిమెంట్ స్తంభాలు ఏర్పాటు చేయడం జరిందని తెలిపారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించిన ఎమ్మెల్యే, విద్యుత్ శాఖకు, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు పాలకవర్గం తరుపున సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఆరోపణలు నిరూపిస్తే దేనికైనా సిద్ధం

**ప్రజాపక్షం/మర్రిగూడ :** తనపై వచ్చిన ఆరోపణలు నిరూపిస్తే దేనికైనా సిద్ధమని శివన్నగూడెం రైతు సేవా సహకార సంఘం చైర్మన్ బాలెం నరసింహ ఖండించారు.బుధవారం శివన్నగూడెం రైతు సేవా సహకార సంఘం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోమవారం ప్రజావాణిలో సంఘం డైరెక్టర్ తనపై ఇచ్చిన ఆరోపణలు అవాస్తవమని అన్నారు.ఆరోపణలు నిరూపిస్తే దేనికైనా సిద్ధమేనని, విచారణకు వచ్చిన అధికారులకు పూర్తిగా సహకరిస్తానని స్పష్టం చేశారు.



## ఆగమ్మ దశదినకర్మలో ఎమ్మెల్సీ

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండలంలోని మహమ్మదాబాద్‌లో దంటిక ఆగమ్మ దశదినకర్మ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం హాజరై ఆగమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య, సీపీఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, సీపీఐ మండల కార్యవర్గ సభ్యుడు పల్లె మల్లారెడ్డి, సర్పంచ్ ముత్యాల అంజయ్య, సిపిఐ సీనియర్ నాయకుడు ఎమ్మెల్యే గాలయ్య, ఈద మల్లయ్య, పల్లె రాములు, పార్టీ కార్యకర్తలు, ఆగమ్మ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పూర్ణచందర్ రాజుకు సన్మానం



**ప్రజాక్షం/ఆత్మకూర్ (యం) :** యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయిగిరిలో జరిగిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఎన్నికల్లో డైరెక్టర్‌గా ఆత్మకూరు మండల కేంద్రం నకు చెందిన మాజీ జెడ్పీటీసీ ప్రతికంఠం పూర్ణచందర్ రాజు అత్యధిక మెజారిటీతో గెలుపొందారు. ప్రతికంఠం పూర్ణచందర్ రాజు సమీప అభ్యర్థి పై 700 తేడాతో విజయం సాధించారు. వీరిని స్థానిక బ్రిలియంట్ పాఠశాల ఆవరణలో మండల రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మోదుగుకుంట సర్పంచ్ సోలిపురం ఎల్లారెడ్డి, పాతగాని మల్లేశ్, అజీమొద్దీన్, పంజాల కృష్ణమూర్తి, జన్నాయికోడె యుగంధర్, తడ్క హరిబాబు, శ్రీనివాస్, చంద్రశేఖర్ రావు, నాగం యాదిరెడ్డి పాల్గొన్నారు.

## రూ.2.50 లక్షల ఎల్‌ఓసి అందజేత



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి మండలం పిల్లాయిపల్లి గ్రామంలో సుక్క నరేష్ స్ప్రీనల్ కార్డు ఆపరేషన్ అయ్యే ఖర్చులకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో మంజూరు చేసిన రూ.2.50 లక్షల ఎల్వోసీ చెక్కును బాధితుడికి అందజేసినట్లు పిలాయిపల్లి సింగిల్ విండో చైర్మన్ కళ్లెం రాఘవరెడ్డి బుధవారం తెలిపారు. సర్పంచ్ పెరుమళ్ళ మహాలక్ష్మి దానయ్య, వార్డు సభ్యులు తోట శ్రీనివాస్, బి రెడ్డి అలేఖ్య సందీప్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు గుడిసె భూషణ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి అందెల మహేష్ యాదవ్, కాంగ్రెస్ కార్యకర్త గణేష్, బండిగారి శేఖర్, సుక్క రాజు, చుక్క రవీ చెక్కును అందజేసిన వారిలో ఉన్నారు.

## రామన్నపేట విద్యాధికారికి అరుదైన గౌరవం

**ప్రజాపక్షం/రామన్నపేట :** మండల విద్యాశాఖాధికారిగా విధులు నిర్వహిస్తూ,విద్యార్థుల విద్యాభివృద్ధికి, ఉపాధ్యాయుల సమన్వయంతో నిత్యం కృషి చేస్తూ రామన్నపేట మండలానికి జిల్లాలోనే ప్రత్యేక గుర్తింపు తీసుకొస్తున్న శ్రీ తంగెళ్ల సురేందర్ రెడ్డికి అరుదైన గౌరవం దక్కింది. యాదాద్రి భువనగిరి జిల్లా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులుగా ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు ఆయనకు హృదయపూర్వక శుభాభినందనలు తెలిపారు.నిత్య కృషిశీలి, కార్యదీక్షాపరులు, నిత్య చైతన్యశీలిగా పేరుగాంచిన సురేందర్ రెడ్డి నాయకత్వంలో విద్యారంగం మరింత అభివృద్ధి చెందాలని,మరెన్నో విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నామని ఎంపీపీ, ఎస్.కొమ్మాయిగూడెం పాఠశాల ఉపాధ్యాయులు కొత్త కోటేశ్వర్, ఎం.ఉదయశ్రీ,జి.ఆనంద్,జి.వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు.



## రూ.10 వేల ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/బీబీనగర్ :** ఇటీవల రైలు ప్రమాదంలో గొర్రెలను కోల్పోయిన బాలబోయిన కిష్టయ్య యాదవ్ కుటుంబాన్ని టీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ బుధవారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. రైలు పట్టాలు దాటుతున్న సమయంలో జరిగిన ప్రమాదంలో కిష్టయ్య యాదవ్కు చెందిన గొర్రెలు మృతి చెందడంతో కుటుంబం తీవ్రంగా నష్టపోయింది. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబానికి రూ.10 వేల నగదు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో గొర్రెల కాపర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండెబోయిన అయోధ్య యాదవ్, గొల్ల కాపర్ల సంక్షేమ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి సోము రమేష్ కురుమ, చీర ఐలయ్య కురుమ పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** సన్నబియ్యంతో పేదలు కడుపునిండా భోజనం చేస్తున్నారని అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదనీ పోచంపల్లి సింగిల్ విండో చైర్మన్ పాక మల్లేష్ యాదవ్ అన్నారు. మండలంలోని కనుముక్కల, వంక మామిడి, ధర్మారెడ్డి పల్లి గ్రామాలలో బుధవారం ఆయన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, గ్రామ సర్పంచులు చుక్క శుభా శంకర్, మచ్చ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి



**ప్రజాపక్షం/రామన్నపేట :** నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని రామన్నపేట మండలం, ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన సింగనబోయిన నరేష్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని ప్రభుత్వ యంత్రాంగం స్పందించింది. నకిరేకల్ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ వేముల వీరేశం ప్రత్యేక చొరవ, జిల్లా నాయకులు పూస బాలకిషన్ సహకారంతో నరేష్ వైద్యం కోసం రూ.2,50,000 విలువైన ఎల్ఓసీ చెక్కును మంజూరు చేయించారు. ఈ సందర్భంగా హైదరాబాద్లోని తన అధికారిక ఛాంబర్లో ప్రభుత్వ విప్ వేముల వీరేశం నరేష్ కుటుంబ సభ్యులకు స్వయంగా చెక్కును అందజేశారు.

## అంగన్వాడి టీచర్ అదృశ్యం



**ప్రజాపక్షం/బీబీనగర్ :** మండల కేంద్రంలో అంగన్వాడీ టీచర్గా పనిచేస్తున్న హైమావతి ఈనెల 1వ తేదీన అంగన్వాడి సెంటర్లో తన చరవాణిని పెట్టి ఫ్లైట్ మోడ్ ఎక్కించి మళ్లీ వస్తానని ఆయమ్మకు చెప్పి వెళ్లినట్లు సమాచారం ఆమె ఇప్పటివరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో బుధవారం తన కుమారుడు సందీప్ ఫిర్యాదు మేరకు బీబీనగర్ పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమేష్ తెలిపారు.

# జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మ దగ్ధం

**ప్రజాపక్షం/రామన్నపేట :** భారత ప్రధాన ఎన్నికల కమీషనర్ జ్ఞానేష్ కుమార్ అవలంబిస్తున్న ధోరణిని నిరసిస్తూ బుధవారం రామన్నపేట మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సుభాష్ సెంటర్లో యువజన కాంగ్రెస్ శ్రేణులు భారీ నిరసన చేపట్టి, జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పున్న అమరేందర్,మండల ఉపాధ్యక్షులు కేస సాయి,పట్టణ అధ్యక్షులు జవ్వాజి శ్రీకాంత్, కొమ్మగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు వీరమల్ల పరుశురాం, ఇస్కిల్ల గ్రామ శాఖ అధ్యక్షులు బందెల వినయ్,పట్టణ కార్యదర్శి సాయి వెంకట్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** కేంద్ర ఎన్నికల కమీషన్ జ్ఞానేష్ కుమార్ను అరెస్టు చేసి ఓటు చోరీపై సమగ్ర విచారణ జరుపాలని డిమాండ్ చేస్తూ బుధవారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు జావేగ్ బేగ్ ఆధ్వర్యంలో టైర్లు దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు బైరు వెంకన్న గౌడ్, అంజద్ అలీ, జిల్లా కోశాధికారి కక్కిరేణి శ్రీనివాస్, కౌన్సిలర్లు నాగుల వాసు, భానోతు సైదులు నాయక్, నాయకులు పాల్గొన్నారు.





# ప్రతి అధికారి సామాజిక కార్యక్రమాలు చేపట్టాలి




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ప్రతి ప్రోగ్రాం అధికారి బాధ్యతాయుతంగా సామాజిక కార్యక్రమాలు చేపట్టి విద్యార్థుల్లో సేవాతత్పరత, సమగ్రత, దేశభక్తిని పెంపొందించాలని ఎన్ఎస్ఎస్ డిప్యూటీ స్టేట్ ఆఫీసర్ నరసింహగౌడ్ పిలుపునిచ్చారు.బుధవారం మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్)ఆధ్వర్యంలో ప్రోగ్రాం అధికారుల సన్నాహక సమావేశం నిర్వహించారు.సమావేశంలో డిప్యూటీ స్టేట్ ఆఫీసర్ నరసింహగౌడ్, కోఆర్డినేటర్ డాక్టర్ మారం వెంకటరమణారెడ్డి,మై భారత్ కోఆర్డినేటర్ వివేకానందరెడ్డి పాల్గొని చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు.ప్రతి కార్యక్రమాన్ని నమోదు చేసే విధానం, నషాముక్త్ భారత్పై 100 రోజుల కార్యాచరణ,ప్రతి నెలా నివేదికల సమర్పణ, గ్రామాల్లో ప్రత్యేక శిబిరాల నిర్వహణ,ఎన్ఎస్ఎస్ బ్యాంకు ఖాతాల నిర్వహణపై చర్చించారు.అనంతరం నరసింహగౌడ్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవోలు డాక్టర్ షరీఫ్,డాక్టర్ రామచంద్రుడు,డాక్టర్ కిరణ్ మై,ఆనంద్,శ్రీనివాస్,వెంకటేశ్వర్లు, కోటయ్య పాల్గొన్నారు.

# అంజయ్య కుటుంబానికి అండగా ఉంటాం....

**ప్రజాపక్షం/నేరేడుగొమ్ము;** దేవరకొండ మండల పరిధిలోని అంబటోనిగూడెం గేటు వద్ద మంగళవారం రాత్రి జరిగిన రెండు ద్విచక్ర వాహనాల ప్రమాదంలో నేరేడుగొమ్ము మండలం పెద్దమునిగల్ గ్రామానికి చెందిన యాద అంజయ్య మృతి చెందిన విషయం తెలుసుకున్న దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ బుధవారం పెద్దమునిగల్ గ్రామానికి వెళ్లి అంజయ్య పార్థివ దేహంపై పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపి ఈ కష్ట సమయంలో వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. రోడ్డు ప్రమాదాల నివారణపై ఎంఎల్ఏ బాలునాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి ప్రాణం ఎంతో విలువైనదని వాహనదారులు రోడ్డు ప్రయాణంలో అప్రమత్తంగా ఉండాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనాలను వేగంగా నడపకుండా జాగ్రత్తగా ప్రయాణించాలని కోరారు.ఈకార్యక్రమంలో వెంకటయ్యగౌడ్, యుగేందర్రెడ్డి, కృష్ణయ్య, వేణుధర్ రెడ్డి, పాపానాయక్, మల్లారెడ్డి, బద్యానాయక్, హేమ్లానాయక్, సురేందర్రెడ్డి పాల్గొన్నారు.



## ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండల కేంద్రంలోని స్థానిక పడాల ముత్యాలు మెమోరియల్ స్కూల్ టీచర్లు ఈ సంవత్సరం ఉత్తమ ఉపాద్యాయులుగా ఎన్నిక కావడం జరిగిందని, యాదగిరిగుట్టలో జరిగిన గురు పూజోత్సవంలో ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఉత్తమ ఉపాధ్యాయురాళ్లు టి.భాగ్య, టి.లక్ష్మి , కె.వాణిలను సత్కరించటం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మి నర్సింహారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వీరికి పాఠశాల కరెస్పాండెంట్ పడాల శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు.



## ఓటరుగా నమోదు

**ప్రజాపక్షం/నూతనకల్ :** అర్హత గల పట్టభద్రులందరూ ఓటర్గా నమోదు చేసుకోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య కోరారు. బుధవారం మండల కేంద్రంలో పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డికి మద్దతు తెలిపి గెలిపించాలని కోరారు.






## ఘనంగా ఓరియంటేషన్ డే...

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** యాదాద్రి భువనగిరి జిల్లా రాయగిరిలో గల యూనిటీ ఫార్మసీ కళాశాలలో బి ఫార్మసీ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని ఫార్మసి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అంపటి శ్రీనివాస్ అధ్యక్షతన బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనిటీ గ్రూప్ ఆఫ్ కాలేజెస్ చైర్మన్ ఏ ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ వైద్యరంగంలో ఫార్మసీ భవిష్యత్తులో పైచేయిగా నిలుస్తుందని అన్నారు. విద్యార్థులు ఫార్మసిరంగంలో నైపుణ్యాన్ని పెంచుకొని ఉన్నత స్థానాలను పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు సోమచంద్రుడు, పి.గోవర్ధన్ రెడ్డి, పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎంఎస్ సరిత, ఏవో సునీత రెడ్డి, కళాశాల ఆచార్య బృందం మోహిని, రాజీవ్, ఇస్మాయిల్, అమర్నాథ్, నాగరాజు, పారిజాత, బాలరాజు, మహేష్, అహ్మద్, శైలజ, ప్రియాంక, ఉమా, అనిత, శ్రీలత, సుజాత, రవీందర్ పాల్గొన్నారు.

## కరెంటు కోతలతో వరిచేలు ఎండిపోతున్నాయ్..

**ప్రజాపక్షం/తిప్పర్తి :** మండలంలో కరెంటు కోతలతో రైతులు కన్నీరు పెడుతున్నారు.12 గంటలు కరెంటు ఇస్తామని చెప్పి 8 గంటలు కూడా ఇవ్వకపోవడంతో పంటలు కళ్ల ముందే ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ ఏడాది అధికారుల సూచన మేరకు నాలుగు ఎకరాలు ఉన్నవారు రెండు ఎకరాల్లోనే వరి వేశారు.అయినా ఉల్లికోడు,సుడిదోమ వంటి తెగుళ్లతో మందుల ఖర్చు పెరిగింది.ఇప్పుడు కరెంటు కోతలు మరింత దెబ్బతీస్తున్నాయి.ప్రస్తుతం వరి పంట కీలకమైన పొట్ట దశ నుంచి గింజ తయారయ్యే దశలో ఉంది.ఈ సమయంలో నీరు లేకపోతే పంట పూర్తిగా దెబ్బతింటుంది. ఇప్పటికే పలుచోట్ల కంకులు ఎండిపోతున్నాయి. అధికారులను అడిగితే ఇక్కడ మాదేం లేదు,అంతా పైనే" అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని రైతులు వాపోతున్నారు. ఇంకో నెలలో పంట చేతికి వచ్చే దశలో ఉందని,మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించి కనీసం ప్రకటించిన 12 గంటల కరెంటు ఇప్పించి ఆదుకోవాలని తిప్పర్తి మండల రైతులు వేడుకుంటున్నారు.

## మొరిశెట్టి నాగేశ్వరరావు మృతి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :**యువతను,ప్రజలను ప్రోత్సహిస్తూ ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టి ఎంతో మందికి స్ఫూర్తినిచ్చిన నల్లగొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ మొరిశెట్టి నాగేశ్వరరావు అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు.వనస్థలిపురంలోని ప్రజ్ఞ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.నాగేశ్వరరావు మృతి పట్ల పలువురు రాజకీయ నాయకులు,ప్రజా సంఘాల నాయకులు, స్థానికులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ శ్రద్ధాంజలి ఘటించారు.ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుతూ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## వెటరన్స్ స్విమ్మింగ్లో రణదీవేకు రజత పతకం

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : 5వ వెటరన్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ నేషనల్ ఛాంపియన్షిప్2026 స్విమ్మింగ్ పోటీల్లో నల్లగొండ జిల్లాకు చెందిన హెచ్డబ్ల్యూవోఎస్ జిల్లా అధ్యక్షుడు రణదీవే రజత పతకం సాధించారు.తమిళనాడులోని కోయంబత్తూర్లో జరిగిన జాతీయ ఛాంపియన్షిప్లో తెలంగాణ రాష్ట్రం తరపున పాల్గొన్న రణదీవే ప్రతిభ కనబరిచి రజత పతకం కైవసం చేసుకున్నారు.జిల్లాకు స్విమ్మింగ్ పోటీల్లో పేరు ప్రఖ్యాతులు తీసుకురావడంపై హెచ్డబ్ల్యూవోఎస్ యూనియన్,టీఎన్జీఓ యూనియన్ నాయకులు అభినందనలు తెలిపారు.గత కొన్నేళ్లుగా జిల్లా కేంద్రంలో హెచ్డబ్ల్యూవోగా విధులు నిర్వహిస్తూనే స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొంటున్న రణదీవే, ముమ్మందు అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు ఉత్సాహం చూపుతున్నారు.

